# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 21 జనవరి, 2025 | పేజీలు : 06

## ఉత్తమంగా రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

### హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య



**ప్రజాపక్షం/హనుమకొండ:** పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కెజిబివి నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వంట సామగ్రిని భద్రపరిచిన స్టోర్ రూమును పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కె జిబివిలో వసతి సదుపాయాలతో పాటు చదువుల గురించి కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయాని విద్యార్థినులనుఅడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# కమీషన్లతోనే క్వారీలు

**సహకార శాఖలో అవినీతి పర్వం**
**ఎన్ని వినతులిచ్చినా బుట్టదాఖలు**
**ప్రభుత్వం దృష్టి సారిస్తేనే మేలు**



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు జిల్లా సహకార శాఖ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. డిసిఒ సర్దార్ సింగ్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆదివాసీల మధ్య వివాదాలకు కారణముపుతున్నాయి.ఇసుక' సొసైటీల ఏర్పాటు విషయంలో పిసా చట్టానికి పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. సహకార చట్టాలను సైతం తుంగలో తొక్కి అక్రమాలకు తెరలేపడం వారి ఆందోళనకు కారణమవుతోంది. అక్రమ క్వారీలను అరికట్టాల్సిన అధికారే అక్రమాలకు తెరలేపడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. డిసీ చేస్తున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలంటూ ఇప్పటికే ఐఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్లిని వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొడ్డిపెల్లి రఘుపతి ములుగు జిల్లా కలెక్టర్ తోపాటు టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. అడవి రంగాపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి కిరణ్ సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఫిర్యాదు చేశారు.

**పైసా చట్టానికి తూట్లు:**పంచాయతీరాజ్ ఎక్స్ టెన్షన్ షెడ్యూల్ ఏరియా (పెసా) చట్టం ద్వారా గిరిజనులకు ప్రభుత్వం కల్పించిన హక్కులను కాలరాస్తూ ములుగు సహకార శాఖ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పెసా చట్టం, సహకార చట్టాన్ని పాటించకుండా సంఘాలు, క్వారీలను రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. చట్ట ప్రకారం ఒక గ్రామంలో ఒక్క సంఘాన్ని మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాల్ని ఉన్నా ఆ నిబంధనను తుంగలో తొక్కి ఒక్కో గ్రామంలో మూడు నుంచి నాలుగు సంఘాలను రిజిస్ట్రేషన్ చేయడం పై స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రాపురం, అంకన్న గూడెం. గ్రామాల్లో మూడు చొప్పున, వీరభద్రారం, రాజు పేటలో రెండేసి చొప్పునసంఘాలనురిజిస్ట్రేషన్చేసినట్లు ఆరోపిస్తున్నారు..

**కాసుల కక్కుర్తి..**ములుగు జిల్లా సహకార శాఖ అధికారి. కాసులకు కక్కుర్తి పడి చట్ట వ్యతిరేక తరువాయి 2లో



# పారదర్శకంగా గ్రామసభలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/టేకుమట్ల:** నేటి నుంచి జరిగే గ్రామసభలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం టేమవారం మండలంలోని రాఘవరెడ్డి పేట, ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి గ్రామ పంచాయతీల్లో మంగళవారం జరుగనున్న గ్రామసభల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా డప్పు సాటింపు ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్న సందర్భంగా ఈ నెల 16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. అట్టి జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాభితా చదివి వినిపినించి తుది జాభితా తయారు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం ఈ నెల 26న శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. రైతు భరోసా, నూతన రేషక్ కార్డులు జారీకి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు క్షేత్రస్థాయి విచారణ చేశారన్నారు. అట్టి జాభితాను గ్రామ సభలలో ఫైనల్ చేయనున్నామని తెలిపారు. నేటి నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృతమెన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామ సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు త్రాగునీరు, నీడ వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు.రాఘవవరెడ్డిపేటలో వంగా మల్లయ్య ఇంటి వద్ద జరుగుతున్న విచారణ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శైలజ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి, ఆర్ఐ సంతోష్, ఏఈఓ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

### డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ:** రైతు భరోసా, ఇందిరమ్మ అత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కో సం ఈ నెల 21 నుండి వార్డు, గ్రామ సభలు జరుగుతున్నందున ఇందిరమ్మ కమిటీలు, వార్డు, గ్రామ అధ్యక్షులు పాల్గొని లబ్ధిదారులకు సహకరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచించారు. సోమవారం ఆయనొక ప్రకటన చేస్తూ రైతు బరోసా ద్వారా ప్రభుత్వం పెట్టుబడి సహాయంగా ఎకరాకు ఆరు వేల రూపాయలు రెండు పంటలకు ఏడాదికి 12వేల రూపాయలు ఇవ్వనుందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే అందే విధంగా చూడాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఆరు వేల చొప్పున రెండు విడతలుగా ఏడాదికి 12వేల రూపాయలు ఇవ్వనుందన్నారు. అదే విధంగా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరగనుందని, గ్రామ సభల్లో పాల్గొని అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జరిగే విధంగా చూడాలన్నారు. మట్టిగోడల ఇళ్లు, గృహాలు లేని వారిక, అద్దె ఇంట్లో ఉండేవారికి, నిర్మాణ స్థలం ఉన్న వారికి లబ్ధి చేకూర్చేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

### ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:**ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామానికి చెందిన మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మృతుల కుటుంబం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేసి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ తరువాయి 2లో

## గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక

**ప్రజాపక్షం/రాయపర్తి:**గ్రామ సభల ద్వారానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక చేపడుతామని జిల్లా కలెక్టర్ డా సత్య శారద దేవి అన్నారు. సోమవారం మండలంలోని గన్నారం గ్రామంలో సంక్షేమ పథకాలు సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ అర్హులైన వారికి 100 లబ్దిని చేకూర్చేలా ఎంపిక చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా ఉండాలని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామ్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ ఏ.నాగమణి, డిఎం సివిల్ సప్లై అధికారి డి.సంధ్యారాణి, తహసిల్దార్ ఎం.శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.కిషన్, మండల పంచాయతీ అధికారి కె.ప్రకాష్, పిఆర్ఎఈ శ్రీప్రియ, పంచాయతీ కార్యదర్శి కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా సంక్షేమపథకాల సర్వే

జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం / వేలేరు** : రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై నిర్వహిస్తున్న సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి అర్హులైన వారికి అందేలా కృషిచేయాలని జాయింట్ కలెక్టర్ ఎవెంకటరెడ్డి మండల అధికారులకు పలు సూచనలు చేశారు .సోమవారం వేలేరు మండలకేంద్రంలో పలుకాలనీలను,శాలపల్లిలోని వివిధ కాలనీలను జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి ఆకస్మిక తనిఖీచేసి మాట్లాడారు.రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు సంక్షేమపథకాలను అత్యంత పారదర్శకంగా నిర్వహించి ఈనెల 21,నుండి 24 వరకు మండలంలోని వివిధగ్రామాలలో నిర్వహించే ప్రజాపాలన గ్రామసభలలో తీసుకోబోయే అంశాలపట్ల మండలఅధికారులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో మండలతహశీల్దార్ హెచ్ కోమి,మండలపరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీ ప్రసన్న,ఎంపిఒ విమల,గ్రామపంచాయితీ కార్యదర్శి రవి,ఏఇఒ రాజశేఖర్,గ్రామమాజి సర్పంచ్కాయితమాధవరెడ్డి,తదితరులుపాల్గొన్నారు.

**నేటి నుండి గ్రామసభల నిర్వహణ..**

**ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న**

మండలంలోని వివిధగ్రామాలలో మండలస్పెషల్ ఆఫీసర్లతో 21నుండి24వ తేదీవరకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలగురించి గ్రామసభలను నిర్వహించడం జరుగుతోందని ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాల ను అర్హులైన వారికి దశలవారిగా అందించడం జరుగుతోందని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

## సర్వే చివరి దశలో ఉంది



**ప్రజాపక్షం/నెక్కొండ:** రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ప్రజలకు చేయూత నియడం కోసం అర్హులను గుర్తించుటకై సర్వే నిర్వహిస్తుందని ఈ సర్వే చివరి దశకు వచ్చిందని సర్వే అధికారి దయాకర్ సోమవారం మండలంలోని పనికర లొ అన్నారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అర్హత గల వారు రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ రైతు భరోసాలకు, దరఖాస్తు చేసుకోవాలని గతంలో దరఖాస్తు చేసుకొని ఉన్న వారు, జాబితాలో పేరు రాని వారు, మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 25న పనికర గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ టీం సభ్యుడు నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే పథకాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** సిఎం ప్రతిష్టాత్మకంగా క్షేత్ర స్థాయిలో నిజమైన నిరుపేదలను గుర్తించుట కై ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర పథకాలకు అర్హులను ఎంపిక చేయుటకు గ్రామాలలో ప్రభుత్వం అధికారులతో టీములవారీగా సర్వే జరిపించారు. ఇప్పటివరకు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో, వివిధ పథకాలకై ప్రజలు దరఖాస్తు ఇచ్చిన దరఖాస్తుదారుల తో పాటు ఈ టీములు నేరుగా హర్హత గల ప్రజల నుండి దరఖాస్తు స్వీకరించారని, ఇంకా స్వీకరిస్తారని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ వేముల రాజ్ కుమార్ లు తెలిపారు. గ్రామాలలో టీములవారీగా జరిపిన సర్వేలను లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలతో ఎంపికైన లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలలో ప్రజలకు వివరిస్తారని, ఆ గ్రామసభల వివరాలు ఈ విధంగా ఉన్నాయని వారు తెలిపారు. ఈనెల 22న రెడ్యా నాయక్ తండ, ముదిగొండ, నెక్కొండ, గొల్లపల్లి, చెరువు ముందు తండా, అజ్మీర మంగ్య నాయక్ తండ, నక్కలగుట్ట తండా, రెడ్ల వాడ లలో 23న మడిపల్లి, హరిచంద్ తండా, నెక్కొండ తండా, బంజరపల్లి, సూరిపల్లి సీతారాంపురం, పెద్ద కొరుపోలు, మహబూబ్ నాయక్ తండ లలో అలాగే 24న కన్నతండ, బల్లి కొండ, గుండ్ర పల్లి, లావుడియావాగ్య నాయక్ తండ, తండా, దేవుని తండా, వెంకట్ నాయక్, తండ, పిట్ట కాలుబోడు తండా లలో 25న పనికర, రామన్న కుంట తండా, తోపనపల్లి, మూడు తండా, దీక్షకుంట, వెంకటాపురం, సాయిరెడ్డిపల్లి లలో గ్రామసభలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# ఇసుక దోపిడీని అరికట్టాలి

సిపిఐ ఎంఎల్ లిబరేషన్

జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల, చిట్యాల మండలాల్లో సహజన వనరుల దోపిడీ ఆగేనా? అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలం కలికోటపల్లి శివారు మానేరు నుండి అదేవిధంగా చిట్యాల మండలం కల్వపల్లి మానేరు నుండి నిరంతరం రాత్రనక పగలనక ఇసుక దోపిడీ జరుగుతుందని గత ప్రభుత్వంలో లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా జరిగేదని ప్రస్తుత ప్రభుత్వంలో ట్రాక్టర్ల ద్వారా నిరంతరం ఇసుక అక్రమ రవాణా చేస్తూ కొంత మంది నాయకులు అట్టి ఇసుకను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వాలు మారినంత మాత్రాన సహజ వనరుల దోపిడీ ఆగడం లేదని, మారింది. గతంలో లారీల ద్వారా ఇప్పుడు ట్రాక్టర్ ల ద్వారా తరలించడమేనని ఎద్దేవా చేశారు. ఈ అక్రమ రవాణా ఇదే విధంగా కొనసాగితే రానున్న రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలకు తాగు సాగునీరు దొరకక చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, ఇప్పటికే చలివాగు పరివాహక ప్రాంతాల్లో బోరు ఎండిపోయి పంటలు పండే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అక్రమ దందా కొనసాగుతున్న మైనింగ్ రెవెన్యూ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ ఇసుక దందాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కమిటి సభ్యులు ఆకునూరి జగన్, గంధం రాజశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం /హనుమకొండ:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం నేపథ్యంలో వివిధ కార్యక్రమాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో జాతీయ ఓటర్ల దినోత్సవం సంబంధించిన వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఆర్డీవోలు డాక్ట ర్ కె. నారాయణ, రాథోడ్ రమేష్, జిల్లా ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాస్ కుమార్, డీఈవో వాసంతి, డిఐఈఓ గో పాల్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ అన్వేష్, జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్, తహసిల్దార్లు బా వ్ సింగ్, శ్రీపాల్ రెడ్డి, నాయబ్ తహసిల్దార్లు జన్ను శ్యాం కుమార్ పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రిత్వ శాఖ లేఖ రాయడం హర్షనీయం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రధాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోటుపై ముద్రించాలని ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వయించి ఆర్థిక మంత్రికి మెమోరాండం ఇవ్వగా దానికి స్పందించి ఆర్థిక వ్యవహారాల శాఖ సెక్రటరీక లేఖ రాయడం హర్షనీయమని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరుపోతుల పరశురామ్ అన్నారు. సోమవారం జనగామలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి లేఖ ఇవ్వగా వెంటనే స్పందించి భారత ప్రభుత్వ వ్యాపార కేటాయింపు రూల్స్ 1961 ప్రకారం నాణెలు, కరెన్సీ ఆర్థిక వ్యవహారాల శాఖ అండర్ సెక్రెటరీ సుబోద్ కుమార్‌కు ఆర్థిక మంత్రిత్వ శాఖ అండర్ సెక్రెటరీ అరుణ్ తమ డిమాండ్ సముచితమైనదిగా భావించి అవసరమైన చర్యలు తీసుకోవాలన లేఖ రాయడం జరిగిందన్నారు. ఫిబ్రవరిలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనైనా కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ రూపొందించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను సోమవారం గర్మిళ్లపల్లి, రామకృష్ణాపూర్ (వి), వెలిశాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ నాయకులతో కలిసి సతీష్ గౌడ్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను తీసుకోవాలని విషయంతో పార్టీ తరపున రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, వివర్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, మండల ఉపాధ్యక్షుడు మాధం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్,ఎర్ర రమేష్, మండల కోశాధికారి శాస్త్రుల కిరణ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొడ్డు తిరుపతి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కమీషన్లతోనే క్వారీలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాలు తీసుకుంటున్నారని, కమిటీలు మారుస్తూ తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న వారితో కొత్త కమిటీలు ఏర్పాటు చేసి ఇసుక కాంట్రాక్టర్లనుంచి 20శాతం వాటాలు పుచ్చుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. అదే విధంగా టీఎస్ఎండీసీ ద్వారా వచ్చిన ఇసుక బిల్లుల నుంచి ఐదు శాతం సదరు డీసీఒకు ముడుపుల రూపంలో చెల్లించాల్సిందే నంటున్నారు. లేకుంటే చట్టబద్ధంగా ఎన్నికైన కమిటీ అంటూ సర్టిఫికెట్ ఇవ్వకుండా సతాయిస్తున్నట్లు. ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి అనుమతి ఇచ్చిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి రూ.25వేలు వసూలు చేస్తున్నారన్నారు.

**కఠిన చర్యలు చేపట్టాలి:** ఉన్నతాధికారుల అండదండలతో గత నాలుగు సంవత్సరాలుగా ఇక్కడే తిష్ట వేసి అక్రమ మార్గంలో కోట్లకు పడగెత్తుతున్న డీసీఓపై విచారణ జరిపించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సదరు. అధికారి ఒక్కో దానికి ఒక్కో రేటు నిర్ణయించి యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఇసుక సంఘాలు ఆడిట్ చేయించి బిల్లులపై. తీర్మాణం కాపీలపై సంతకం పెట్టడానికి, బైలాలు మార్చడానికి చట్ట బద్ధమైన కమిటీ అని సర్టిఫికెట్ ఇవ్వడానికి ఇలా ప్రతి దానికి ముడుపులు చెల్లించనిదే పని కావడం లేదంటున్నారు. ఇప్పటికైనా ములుగు జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్ పై సమగ విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. ఐనవోలు మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీకి చెందిన రాజారపు మల్లేశం, మరణించగా నేడు ఆయన భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్ర పాల్గొన్నారు. ఐనవోలు మండల పరిధిలోని రాంనగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ బోయినపల్లి లక్ష్మీ నరసింహారావు, దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా నాయకులు, సీనియర్ అడ్వకేట్ శేఖర్ రావు, పంతిని గ్రామ నాయకులు శ్రీనివాస్, ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిపై దాడికి నిరసన

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాల హెచ్ఎం రాములుపై మతోన్మాద శక్తుల దాడిని నిరసిస్తూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మండలంలోని పలువురు ఉపాధ్యాయులు సోమవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హెచ్ఎంపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయ జేఏసీ పిలుపుమేరకు నిరసన చేపట్టడం జరిగిందని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిదిరాల శ్రీనివాస్, దేవగిరి సూర్యప్రకాశ్, వెంకట నర్సయ్య, కూటికంటి శ్రీనివాస్, కమలాకర్, శ్రీనివాస్, వెంకటేశం,సుధాకర్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంపై దాడిచేసిన దుండగులను శిక్షించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ గెజిటెడ్ హెచ్ఎం కంబాలపల్లి రాములు మీద దాడిచేసిన అరాచక శక్తుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని యాజమాన్యా ల పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యచరణ పిలుపుమేరకు మండలంలోని హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెజిటెడ్ హెచ్ఎం రాములు పొరపాటున అయ్యప్పమాల వేసుకున్న విద్యార్థికి మోకాలు తగిలిందనే నెపంతో సుమారు 50 మంది రాములుపై దాడిచేసి అసభ్యకరంగా మాట్లాడడం జరిగిందన్నారు. సంఘం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు భూక్య వంశికృష్ణ, ఉపాధ్యాయులు కదారి వసంత, గాదె వెంకటస్వామి, పొరిక మంజుల పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/మరిపెడ :** సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూధన్ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర మహాసభల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భఃగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి రాజకీయ స్వార్థం, అధజకార దాహం కోసం దేశ ప్రజలను ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచుతూ అధికారం చేపడుతూ ప్రజలను గత 11 సంవత్సరాలుగా దేశంలో స్వార్ధరాజకీయాలతో ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర మహాసభల్లో చర్చించుకుని ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణాల రాజన్న, కందాల రమేష్, బోడ పట్ల రాజశేఖర్, మల్లూర్, కాట్రాజ్, వీరబాబు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.






# మందకృష్ణ మాదిగ జోలికి వస్తే ఊరుకునేది లేదు

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగజోలికి వస్తే ఊరుకునేది లేదని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ హెచ్చరించారు. ఈ మేరకు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం మండల కేంద్రంలోని పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. అనంతరం బెల్లంపెల్లి సురేస్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును తప్పు పడుతూ, అన్ని పార్టీల మద్దతుతో సమన్యాయానికి పోరాడుతుంటే మాలలు అడ్డుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నల్లబూగ ధర్మయ్య, లింగాల సమ్మయ్య, తూటిచెర్ల దుర్గయ్య, మంథని రవితేజ, కొలుగూరి శ్రీకాంత్, లింగాల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత

**ప్రజాపక్షం/వాజేడు :** తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ఛతీస్గడ్ రాష్ట్రం తాళ్లగూడెం గ్రామం నుండి ములుగు జిల్లా వాజేడు మండలం వైపు ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న గుడుంబాను వెంకటాపురం సిఐ బండార్ కుమార్ ఆదేశాల మేరకు వాజేడు ఎస్సై రాజకుమార్ గుమ్మడిదొడ్డి గ్రామం వద్ద సోమవారం పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న 120 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని సారాను తరలిస్తున్న తాళ్లగూడెం గ్రామానికి చెందిన దుర్గం ప్రవీణ్ పై కేసు నమోదు చేసినట్లు వాజేడు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లతీష్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లు తొలగించాలి

## తహసీల్దార్‌కు బిఆర్ఎస్ వినతి

**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని నూతనంగా నమోదవుతున్న బోగస్‌ఓట్లను తొలగించాలని బిఆర్ఎస్ పట్టణ కమిటి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీదురు వెంకన్న మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కొంత మంది వ్యక్తులు ప్రక్క గ్రామాల వారికి స్థానికంగా ఉండకుండానే బోగస్ ఓట్లను నమోదు చేయిస్తున్నారని, స్థానికంగా ఆరు నెలలు నివాసం ఉండి దరఖాస్తుఫారంలో అద్దె ఇంట్లో ఉండే ఇంటి నెంబర్ వెయ్యాలని అలాకాకుండానే ఓటరు నమోదు చేసుకుంటున్నారని, అప్లై చేసుకునే వ్యక్తి ఆరు నెలలు స్థానికంగా నివాసం ఉంటున్నారా లేదా అని విచారణ జరిపి అప్రూవ్ చేయాల్సిన బిఎల్ఓ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ వచ్చిన అప్లికేషన్ విచారణ జరపకుండానే అప్రూవ్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే బోగస్ ఓటర్లను తొలగించాలని తహసీల్దారుకు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాషా, సీనియర్ నాయకులు సంపంగి రాములు,సొసైటి డైరెక్టర్ ఎడ్ల రమేష్, మండల ప్రచార కార్యదర్శి భూక్య సురేష్‌నాయక్, మండల నాయకులు మాలోత్ రాజారాం, బత్తుల యాదగిరి, దోమ వెంకన్న, వాంకుడోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మాలు నాయక్‌ను సన్మానించిన చంద్రుగూడెం వాసులు

**ప్రజాపక్షం/గూడూరు :** గత కొన్నిరోజులుగా గూడూరు మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రంగా ఉండడం ద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొని ఇండ్లలోని సామానులనుధ్వసంచేస్తూ రైతులకు పంట పొలాలను నాశనం చేస్తున్న కొతుల బెడదను తప్పించి దానికోసం స్వంత ఖర్చులు పెట్టుకుని కోతులను పట్టించి సుదూర అటవి ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్బంగా చంద్రుగూడెం మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పెద్ద ఎత్తున శాలువాలతో కొమ్మాలు నాయక్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటిస్వామి, మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్, మండల సీనియర్ నాయకులు రాసమల్లరాములు, చంద్రుగూడెం మహిళలు, పెద్ద మనుషులు గడ్డం నరసయ్య, గడ్డం రాథ అంబటి పంపత్, గార్లపాటినరసయ్య, చిన్నబోయిన ఉప్పలయ్య, గడిలన రేష, ఊట్ల సంపత్, గార్లపాటి విజయ్, యాకయ్య, అంబటిచంద్రమౌళి, నల్ల తీగల భాస్కర్, సిద్దేశిని కరుణాకర్, ప్రభాకర్, సొప్పరి బాచి, వీరన్న, భాస్కర్, స్వాతి, పంజరబోయిన శ్రీను, కాంతచారి తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సంగారెడ్డిలో జరిగే సిపిఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో సీపీఎం పార్టి మండ ల కమిటి సభ్యులు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ అన్నారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరుగు సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు ఎండీ షబానా, గ్రామ నాయకులు వడ్లకొండ రాజు, వేల్పుల రవి, వేల్పుల పెద్ద రాములు, చిలువేరు మల్లేష్, నక్క యాకయ్య, పులిగిల్ల నాగరాజు, యాకన్న, రాపర్తి రజిత, ఎండీ శంషుద్దీన్, అన్నెపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంటు గెలుపొందిన ఉర్దూ జర్నలిస్టుల టీమ్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ ఇస్లామియా కళాశాల గ్రౌండ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టులకు తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు జరిగింది. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మైనార్టీ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఇందులో మూడు జట్లకు సభ్యులయ్యారు. క్రికెట్ టోర్నమెంటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్, తహసీల్దారు ఇక్బాల్, సీఐ షుకూర్, డాక్టర్ అజిత్ మహ్మద్‌లు టాస్ వేసి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఉర్దూ మీడియా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాల్గొన్నాయి. ఇందులో ఉర్దూ మీడియా టోర్నమెంటును గెలుచుకుంది. ఎలక్ట్రానిక్ మీడియా రన్నరప్‌గా ఉంది. ఈ మ్యాచ్‌లో మహ్మద్ అమీర్ తన సత్తా చాటి టీమ్‌ను గెలిపించాడు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి అన్ని జిల్లాల నుంచి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



## కుట్టు మిషన్ల మంజూరి దరఖాస్తు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఈనెల 25వ తేదీ వరకు కుట్టు మిషన్ల మంజూరి దరఖాస్తు గడువు పొడగించడం జరిగిందని జిల్లా మైనార్టి సంక్షేమ అధికారి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్టియన్ మైనార్టి ఫైనాన్స్ కార్పోరేషన్ కింద లబ్దిదారులకు అందించే కుట్టుమిషన్‌ల కొరకు దరఖాస్తు గడువును పొడగించినట్లు వారు తెలిపారు. అర్హులైన మహిళలు తమ దరఖాస్తులను TGOBMM వెబ్‌పోర్టల్ tgobmms.cgg.gov.in ద్వారా ఈనెల 25 తేదీ సాయంత్రం 5గంటల లోగా సమర్పించాలన్నారు.

## గ్రామ సభలలో ప్రజలు పాల్గొనాలి

### తహసీల్దార్ ముప్పు క్రిష్ణా



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా పథకాలలో అర్హులైన ప్రజలను ఎంపిక చేసేందుకు ప్రత్యేక గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వరంగల్ జిల్లా నల్లబెల్లి తహసిల్థార్ ముప్పు క్రిష్ణా తెలిపారు. సోమవారం మండలంలో గ్రామ పంచాయతిల వారిగా చేపట్టే గ్రామ సభలను ప్రకటిస్తూ 21న రేలకుంట, అర్షనపల్లి, కన్నారావుపేట, కొండాపూర్, అర్వయ్యపల్లి, అసరవెల్లి, 22న బుచ్చిరెడ్డిపల్లి, మూడుచెక్కలపల్లి, రామతీర్థం, లెంకాలపల్లి, నల్లబెల్లి, రుద్రగూడెం, 23న గోవిందాపూర్, రాంపూర్, శనిగరం, ముచ్చింపుల, కొండైలుపల్లి, మేడేపల్లి, 24న నందిగామ, రంగాపూర్, మామిండ్లవీరయ్యపల్లి, ముచ్చింపుల తండ, గుండ్లపహాడ్, గొల్లపల్లి, 25న ధర్మారావుపల్లి, నాగరాజ్‌పల్లి, దస్తగిరిపల్లి, నారక్కపేట, బజ్జుతండ గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు తహసిల్థార్ ఎం.క్రిష్ణా తెలిపారు. మండల అధికారులు ఎంపిడిఓ, ఎంపిఓ, వ్యవసాయ అధికారి, వెటర్నిరి డాక్టర్, ఆర్‌డబ్ల్యు ఏఈ, పాల్గొంటున్నారని గ్రామ సభలు నిర్వహిస్తున్న గ్రామాల్లో ప్రజలు పాల్గొన్నాలని కోరారు.

## గుడుంబా విక్రయిస్తే ‘పిడి యాక్టు’ : ఎస్ఐ గోవర్ధన్

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** గ్రామాల్లో గుడుంబా తయారు చేసి విక్రయిస్తే పిడి యాక్టు కేసులు నమోదు చేస్తామని వరంగల్ జిల్లా నల్లబెల్లి ఎస్ఐ వడిచర్ల గోవర్ధన్ తెలిపారు . సోమవారం నల్లబెల్లి మండలంలోని నందిగామ, రేలకుంట గ్రామాల్లో ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్, ఇన్ఫోసిమెంట్, నల్లబెల్లి పోలీసుల ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా నల్లబెల్లి ఎస్ఐ వి.గోవర్ధన్ మాట్లాడుతూ గ్రామాల్లో నాటు సారాయి తయారు చేసేందుకు అనేక దురక్రమానకు పాల్పడి యూరియా, ప్లాస్టిక్ ముక్కలతో తయారు చేసి ప్రజల ఆరోగ్యన్ని దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్నారు. గుడుంబా తయారు చేస్తున్న పలువురి వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలుపుతు బెల్లం పానకం 1300 లీటర్లు తయారు చేసిన గుడుంబా 20 లీటర్లు పట్టుకోని ధ్వంసం చేశామన్నారు. ఈ దాడుల్లో ఇన్ఫోసిమెంటు సిఐ నాగయ్య, నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రారంభమైన శ్రీ కొండపోచమ్మ జాతర

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణ ప్రాంత ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ కొండ పోచమ్మ జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈఓ రవి కుమార్ ఆధ్వర్యంలో అర్చ కులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. కాగా జాతర మొదటి రోజు కావడంతో పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా ఒకటవ సెషన్ కోర్టు న్యాయమూర్తి శ్రావణి కొండపోచమ్మను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బాధిత కుటుంబాన్ని వంశీధర్ రెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/కొహెడ:** సిద్దిపేట జిల్లా కొహెడ మండలం శ్రీరాములపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్, తండ్రి పోలు శంకరయ్య మరణించగా వారిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముంజ శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వేముల వీరస్వామి, బిజెపి సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముంజ శివసాయి, శ్రీకాంత్, రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై వార్డు సభలు

**ప్రజాపక్షం హుస్నాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజాపాలనలో ప్రజల నుండి స్వీకరించిన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డు, రైతు భరోస, దరఖాస్తుల ద్వార అర్హులైన వారిని ఎంపిక చేసేందుకుగాను నేటి నుండి 21,22,23, 24 తేదిల్లో పట్టణంలోని 20 వార్డుల్లో సమావేశాలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయనన్నట్లు మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ పత్రిక ప్రకటనలో తెలిపారు. కావున అర్హులైన వారు అట్టి సమవేశాల్లో పాల్గోనగరని అయన కొరారు.

## గ్రామ సభలు పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంగా రైతు వేదికలో సోమవారం రోజున ఆర్‌డిఓ రమాదేవి రైతువేదికలో రైతుభరోసా కార్యక్రమంపై రెవెన్యూ సిబ్బంది అగ్రికల్చర్ సిబ్బందికి రేపటినుండి జరగబోయే గ్రామ సభలలో మాట్లాడే అంశాలపైన అవగాహన కల్పించారు. గ్రామసభ లకు కావాల్సిన సమాచారాన్ని సమకూర్చుకొని గ్రామసభలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోమలింగా రెడ్డి, ఆర్ఐ ఇమాద్, ప్రీతి, సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఏఈఓలు శ్రీలత, మౌనిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిర్మ మోడల్ గృహనిర్మాణానికి భూమి పూజ

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ పక్క గృహనిర్మాణ పథకం అమలులో భాగంగా ప్రతి మండల కేంద్రంలో ఒక మాడల్ ఇళ్లు నిర్మాణం చేపట్టెందుకు సోమవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయ అవరణలో మార్కెట్ కమీటి వైస్ చైర్మెన్ బంక చందు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం చేపట్టె ఇందిరమ్మ ఇళ్లకు నిజమైన నిరుపేదలకు అందులో స్వంత స్థలము ఉన్న వారికి మొదటి ప్రాదాన్యతగా అవకాశం ఇస్తారని అందులోఇంటి నిర్మాణ 17.7 పొడుగు 20.7 అడ్డంగా ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అయన తెలిపారు. ప్రతి లబ్దిదారుడు బేస్‌మెంట్ లెవల్‌లో లక్ష రూపాయలు పైకప్పులో 2లక్షలు గోడల నిర్మణంలో లక్ష, ఇళ్లు నిర్మణం పూర్తి అయిన తరువాత లక్షల ఇస్తారని అయన పేర్కోన్నారు. ఈ లాంటి అవకా శంను



ప్రతి పేదవారు ఉపయోగించుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి డాక్టర్ వెంకటరెడ్డి, ఎడి వేణు గోపాల్‌రెడ్డి, డిఇ శంకరయ్య, సంబందిత అధికారులు, కౌన్సిలర్లు వల్లపు రాజు, లావణ్య, కూచన పల్లి మాజి సర్పంచు జయపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెర్లు బాల య్య, నాయకులు రాధ, సంపత్, కమలహాసన్, జవహర్ లాల్, అనిల్, వెన్నరాజు, కృష్ణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ సమాజం చౌకి మఠం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/ సదాశివపేట:** సదాశివపేట పట్టణంలో గల చౌకి మఠం నందు వీరశైవ సమాజం చౌకి మఠం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోతసవం షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి వారి ఆశీస్సులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సమాజం అద్యక్షులుగా చీల మల్లన్న ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, కోశాధికాగా పులిమామిడి వీరేశం, గౌరవ అద్యక్షులుగా బోడగామ శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా కొవ్యూరి విజయ్ కుమార్, గంటల బసవరాజ్, గౌరవ కార్యవర్గ సభ్యులచే పూజ గురువర్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి శతస్థల బ్రహ్మ 108 శ్రీ శివయోగ శివచార్య మహాస్వామి వారు మాట్లాడుతూ వీరశైవ దర్మం చాలా ప్రాచీనమైనటువంటి అత్యంత పవిత్రమైనటువంటిది. గురుపరం పరంలో వీరశైన ధర్మాన్ని మనందరం అదరిస్తూ ముందు తరాలకు ఈ ధర్మాన్ని ఆపాదించే బాద్యత మనందరిపై ఉందని ఉపదేశం అందజేశారు. సమాజం సభ్యులందరికి పూజ గురువర్యులు మంగళ ఆశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మఠం లింగానంద్ స్వామి, జంగమ మహేశ్వరులు, జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అద్యక్షులు ఇస్నపల్లి నర్సింలు, ఎడ్ల బజార్, సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాష్, రాచన్న చౌకి మఠం కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అక్రమ కేసు సిగ్గుచేటు

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

**ప్రజాపక్షం/గజ్వేల్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అక్రమ కేసు బనాయించడాన్ని నిరసిస్తూ సోమవారం గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ నేత అజ్జర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు అజహర్, నేతలు గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, సొక్కం సురేష్, నేత నాగరాజు, రాజు గౌడ్,



డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీపై నమోదు చేసిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దేశంలో కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాలుగా విభజిస్తూ పాలిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వివరించారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ : మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం బస్టాండ్ ఆవరణలో సోమవారం బిఆర్ఎస్ శ్రేణులు నిర్వహించిన రైతన్నకు వెన్నుపోటు అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని వాపోయారు. ఆరు గ్యారంటీలు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నీటి మాటలే అని చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఎకరాకు పదివేలు రైతుబంధు ఇవ్వగా తాము ఎకరాకు 15,000 ఇస్తామని మాయమాటలతో రైతులను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. 15 వేలకు బదులుగా 12000 ఇస్తామని రైతులను నమ్మించి వెన్నుపోటు పొడిచిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలుపుకోలేదని ఎద్దేవ చేశారు. రెండు లక్షల రుణమాఫీ చేసినట్లు చెబుతున్న ఇప్పటికీ చాలా గ్రామాల్లో రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయామని రైతులు బాధపడుతున్నారని ఆరోపించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె గడ్డ నరసింహులు పిఏసి ఎస్ చైర్మన్ దుర్గా రెడ్డి, అంజి యాదవ్, నవీన్ రెడ్డి, సాయికుమార్, కృష్ణ మోహన్ రాథోడ్ సూర్య కుమార్ రజినీకాంత్ ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలపై అధికారులకు అవగాహన

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని అన్ని గ్రామాలలో నేటి నుంచి ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం నిర్వహించే గ్రామసభలపై సోమవారం అధికారులకు ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల



పథకాలపై పకడ్బందీగా గ్రామసభలలో చర్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ షఫియొద్దిన్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఓ అనీల్‌కుమార్ తదితరులు ఉన్నారు.



## ప్రజావాణికి 56 దరఖాస్తులు

### ప్రజల సమస్యలకు పరిష్కారం ప్రధాన లక్ష్యం

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** నేటి ప్రజావాణికి 56 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం ప్రధాన లక్ష్యం మన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ,లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రకియఅని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అదికారులందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అదికారులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 56 మంది తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారినికి కట్టుబడి ఉండాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

## గొల్లగూడెంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/ సదా-శివపేట:** సదాశివపేట మండలంలోని గొల్లగూడెం నంది కంది గ్రామంలో గొల్ల గూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాటకాల జగదీష్, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గొల్లగూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం సిడిసి చైర్మన్ గడీల రమ్ రెడ్డి సదాశివపేట సీఐ మహేష్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా పిడిసి చైర్మన్ రామ్‌రెడ్డి, బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం సిఐ మహేష్ గౌడుతో కలసి ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపిటీసీ ఓగ్గు శ్రీనివాస్, కందిగ్రామ కాంగ్రెస్ నాయకులు చింటూ గౌడ్, మాజీ సర్పంచులు ఆసిరెడ్డి నాయకులు సునీల్, కొల్కూర్, రాజు, గొల్లగూడెం నంది కంది గ్రామ యువత పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఉమ్మడి జిల్లా స్థాయిలో అబాకస్ పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబరిచి శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు మూడు కేటగిరీలలో జిల్లాలో ఉత్తమ అవార్డు సాధించారు. ఈ సాధన కోసం విద్యార్థుల చక్కటి నైపుణ్యం, నేర్పించిన ఉపాధ్యాయ బృందానికి శ్రీవిద్య పాఠశాల యజమాన్యం, ఘనంగా సన్మానించారు. సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రీవిద్య పాఠశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందించి మెమొంటూ ను అందజేశారు. అలాగే వారి సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయురాలు స్రవంతి, ఇందిరా, అనురాధ, దుర్గ, శ్వేత, ప్రియాంక లను శాలువతో ఘనంగా సన్మానించారు. వారినీ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిఠలాక్షప్ప, సుమన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఇళ్ల స్థలాలు అప్పగించాలి

**సమస్యపై రెవెన్యూ అధికారులు స్పందించాలని**
**ములుగు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం**

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** కాటాపురం గ్రామానికి చెందిన లబ్దిదారులకు వెంటనే ఇంటి స్థలాలను కేటాయించాలని ములుగు మాజీ జడ్పి చైర్‌పర్సన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈ సమస్యపై కాటాపురం గ్రామానికి చెందిన ఇండ్ల లబ్దిదారులతో కలిసి ఆమె జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాడ్వాయి మండలంలోని కాటాపురం గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు 2023లో ఇళ్ళ స్థలాలను అప్పటి ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. సర్వే నంబర్ 147లో 108 మంది నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 75 గంజాల చొప్పున ఇంటి స్థలాలను మంజూరు చేశారన్నారు. ఇప్పటికి మండల రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో నేటికి లబ్దిదారులు ఇళ్ల స్థలాలను అందుకోలేక పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. లబ్దిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. ఈ విషయమై స్పందించిన కలెక్టర్ 15 రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, మాజీ జడ్పిటిసి సభ్యులు రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పులి నర్సయ్య, పుల్లూరి గౌరమ్మ, మాజీ ఎంపిటిసి దానక నర్సింగరావు, పిఏసిఎస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, సయ్యద్ హుస్సేన్, సాయిరి లక్ష్మీ నర్సయ్య, లంజపెల్లి రాంబాబు, పుల్లూరి రమతో పాటు 50 మంది లబ్దిదారులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న ఫోన్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అప్పగింత

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు కాళేశ్వరం పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి సేవలు అందిస్తున్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామానికి చెందిన సల్ల వసుమతి అనే బాధితురాలు తన సామ్ సంగ్ m32 స్మార్ట్ ఫోన్ ఇటీవల కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకుంది. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోగొట్టుకున్న ఫోన్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎమ్ఈఐ నెంబర్ బ్లాక్ చేసి మొబైల్ ఫోన్ రికవరీ చేసి సోమవారం కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి చేతుల మీదుగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితురాలికి అందించారు. ఈ సందర్భంగా బాధితురాలు కాళేశ్వరం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గతంలో పోగొట్టుకున్న సుమారు 25 మొబైల్ ఫోన్లు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి తెలిపారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలే కుమారస్వామి తల్లి పోలే ఎల్లమ్మ సోమవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు బిఆర్ఎస్ నాయకులు మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సహాయ కార్యదర్శి థౌడిశెట్టి రామారావు, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు పోగుల కొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కోడిగుడ్లు అందించలేం

**ప్రజాపక్షం/కమలాపూర్:** మార్కెట్ ధరలకు అనుగుణంగా కోడిగుడ్ల ధరలు లేనందున విద్యార్థులకు అందించలేమని, అదే విధంగా పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సభ్యులు కమలాపూర్ మండల విద్యాధికారి రామ్ కిషన్ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి హజరైనా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మల రామ్మూర్తి మాట్లాడుతూ కోడిగుడ్లకు ప్రభుత్వం 5 రూపాయలు చెల్లిస్తుంటే మార్కెట్‌లో 8 రూపాయలకు లభిస్తున్నాయని, దీంతో నిర్వాహకులకు నష్టం జరుగుతుందన్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు లేనందున కూరగాయాలతో భోజనాలు అందించలేమని, ప్రతి విద్యార్థికి మెనూ చార్జీ 25 రూపాయలు చెల్లించాలని, వంట కార్మికులను తొలగించకుండా జీఓ విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం చెల్లిస్తానన్న వేతనం రూ.10 వేలు చెల్లించాలని, వంట సందర్భంలో ప్రమాదాలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత 9 నెలలుగా 9,10వ తరగతులకు కోడిగుడ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వొల్లాల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఇందిరా, ఎండి. రాబియా, మేకల అమృత, ఒస్కుల ఇందిర, వసంత, భద్రమ్మ, స్వరూప, కృష్ణవేణి, అమృత తదితరులు పాల్గొన్నారు.




# హనుమకొండకు బయలుదేరిన డప్పు కళాకారులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** ఎస్సీ వర్గీకరణ బిల్లు త్వరగ ఆమోదించాలని తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నిర్వహిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలలో భాగంగా వరంగల్ జిల్లా హనుమకొండలో జరిగే డప్పు కళాకారుల ప్రదర్శన కు, నెక్కొండ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బయలుదేరిన డప్పు కళాకారులు, ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్ష కార్యదర్శులు ఈదునూరి వెంకన్న, కొమ్ము కార్తీక్, లక్ష్మణ్, ఐలయ్య, స్వామి, ప్రభాకర్, వెంకటయ్య, రాఘవులు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/పరకాల :** ప్రభుత్వ పాఠశాల, కళాశాల పరకాల 1976–77 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నన్నపు రాజు రవీందర్ కన్వీనర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ రచించిన స్నేహితులం మేము చిన్ననాటి స్నేహితులం అనే పరకాల సర్కారు బడి పాటను ఇంజనీర్ సుధాకర్ రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగాడాక్టర్ సంతోష్, ఇంజనీర్ సుధాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దాసరి రమేష్, సదాశివ్, ఓంబ్రహ్మంమ్, డా.విజయ కుమార్, కోడెల రామ్మూర్తి, రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇస్సాక్ అలీ, రవీందర్, దేవేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కాళేశ్వరం నూతన ఎస్ఐ తమాషా రెడ్డి**

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కాళేశ్వరం నూతన ఎస్ఐ తమషా రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం పోలీసుస్టేషన్ లో సోమవారం రౌడీషీటర్లు,అనుమానిత వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎవరి ప్రోద్బలంతో గాని ఎలాంటి నేరాలకు, గ్రూపు తగాదాలకు పాల్పడవద్దని రౌడీషీటర్లకు సూచించారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే, చట్ట ప్రకారం జీవితాంతం జైలులోనే గడపాల్సి ఉంటుందని హెచ్చరించారు. మీ నేర ప్రవృత్తిని వదిలి, కుటుంబ సభ్యులతో మంచి జీవనోపాధి ఏర్పరచుకోవడం, మీ ప్రవర్తనను మెరుగుపరచడం చేసుకోవాలని వారికి కౌన్సెలింగ్ ద్వారా ఎస్ఐ సూచించారు. రౌడీషీటర్లు తాత్కలిక ఆనందాలకు పాల్పడి నేరస్తులుగా మారవద్దని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ప్రత్యేక బృందం మిమ్మల్ని, మీ కార్యకలాపా లపై నిఘా ఉంచుతుందని ఎస్ఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.



## రోడ్డు మహోత్సవాలపై అవగాహన

**ప్రజాపక్షం/వాజేడు :** జాతీయ రోడ్డు మహోత్సవాల సందర్భంగా వాజేడు ఎస్సై రాజకుమార్ వాజేడు మండల కేంద్రంలోని సంతపాకల సెంటర్లో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం ప్రమాదాలను నివారిద్దాం అనే నినాదంతో ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే అంశంపై వాహనదారులకు, రైతులకు, యువతకు అవగాహన నిర్వహించారు. ఎవరు కూడా మద్యం సేవించి వాహనం నడపరాదని వాహనం నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, ర్యాస్ డ్రైవింగ్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ చంద్రశేఖర్, సిఆర్పిఎఫ్ జవాన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులపై దాడికి నిరసనగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాములపై దాడిని ఖండిస్తూ సోమవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చేర్యాల రామచంద్రం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయునిపై దాడికి పాల్పడిన అరాచక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ జేశారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**ప్రజాపక్షం/గజ్వేల్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి విమర్శించారు. సోమవారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ ఎంపీపీ పాండు గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వూడెం కృష్ణారెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది దాటినా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. అయితే ప్రజా పాలనలో బాగంగా 12 లక్షల దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వం కేవలం లక్షలోపు రేషన్ కార్డులు ఇచ్చి చేతులు దులుపుకో ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పెన్షన్ల కోసం వికలాంగులు, వృద్ధులు, వితంతువుల నుండి 11 లక్షల దరఖాస్తులు స్వీకరించి ఇప్పటికీ ఏ ఒక్క పెన్షన్ ఇవ్వలేదని ఆరోపించారు. అంతేకాకుండా రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ వర్తింపజేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో అన్నదాతలు ఆగ్రహంతో ఉన్నట్లు తెలిపారు. కాగా పథకాల అమలు కోసం పేదలు ఎదురు చూస్తుండగా, మంత్రులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామాలకు వచ్చిన అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను నిలదీయాలని పిలుపు నిచ్చారు. ఇందుకు బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు సంసిద్ధులై ఉండి ప్రజలతో మమేకమై ఆందోళనలకు సిద్ధం కావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేసిన పిఎసిఎస్ ఛైర్మన్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన పెద్దబోయిన చిన్న బాలయ్య గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందడంతో విషయం తెలుసుకున్న పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల మధు, గజేంద్రుల నర్సింలు, గొల్ల నాగేందర్, గడ్డం నరేశ్, గొల్ల యాదగిరి, గొల్ల రాములు, గొల్ల దుర్గయ్య, గొల్ల బాగులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజలు ఉన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** అర్హులైన లబ్దిదారులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు అమలు చేయాలన్నారు.గతంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం అందులో నుంచే కొంత మందిని మాత్రమే లబ్ధిదారులను గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సరికాదన్నారు.దరఖాస్తు నుంచి కోతలు విధించకుండా రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల మార్గదర్శకాలు ఆ గ్రామ పంచాయతీ సభ ద్వారా ప్రజలకు క్లుప్తంగా వివరించాలని సూచించారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12000లను వ్యవసాయ యోగ్యమైన భూమిలను మాత్రమే అని ఈ పథకం వర్తిస్తుందని తెలుపడం శోచనీయం అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం గ్రామ పంచాయతీ సభ ద్వారా ఎంపిక చేసి సంబంధిత జాబితాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ద్వారా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# తెలంగాణ సైకాలజిస్టుల డైరీ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి. ప్రావీణ్య చే తెలంగాణ సైకాలజిస్టుల సంఘం డైరీ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ అప్పయ్య, తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ హన్మకొండ డిస్టిక్ ప్రెసిడెంట్ గంగిశెట్టి శ్రీవిద్య,కార్యదర్శి దొమ్మేటి కళ్యాణి, ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి, డాక్టర్ శివుడు, బుడిగం సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీవిద్య మాట్లాడుతూ సైకాలజీ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని రక్షణ ఆరోగ్య, విద్య, వైద్య శాఖలలో సైకాలజిస్ట్రేషన్ నియమించాలని సైకాలజిస్టుల సేవలు అమూల్యమైనవని, ప్రజలు ఉపయోగించుకోవాలని కలెక్టర్ ను కోరారు.

## గంజాయి సేవిస్తున్న నలుగురిపై కేసు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని వంగర గ్రామానికి చెందిన మల్లమర్రి ప్రణయ్, దుస సాయికృష్ణ, కోట మహేష్, గడ్డం సాయి వర్మలను అదుపులోని తీసుకున్నారు. విచారణ చేసి వారి నుండి 15గ్రాముల ఎండు గంజాయి, 4సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయితో పట్టుబడ్డ నలురుగు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దివ్య తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలు గంజాయి సేవించిన, విక్రయించిన వారిపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## నేటి నుంచి గ్రామసభలు.. నిర్వహణపై దిశనిర్ధేశం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆఫీసులో ఎంపిడిఓ వీరేశం ఆధ్వర్యంలో గ్రామ సభల నిర్వహణ ఏర్పాట్లపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 26న ప్రభుత్వం అమలు చేయనున్న కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలపై గ్రామ సభల్లో తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. పథకాల లబ్ధిదారుల ఎంపికలలో గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నారు. నేడు భీమదేవరపల్లి, బొల్లోనిపల్లి, గాంధీనగర్, కొప్పూర్, కొత్తకొండ, రాంనగర్, రసూల్‌పల్లి, 22న చంటయ్యపల్లి, ధర్మారం, గట్లనర్సింగాపూర్, కొత్తపల్లి, 23న మల్లారం, ముస్తాఫాపూర్, ముత్తారం, వంగర, రత్నగిరి, వీర్లగడ్డ తండా, విశ్వనాథ కాలనీ, 24న ఎర్రబెల్లి, గొల్లపెల్లి గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారుల బృందం గ్రామ సభలను పర్యవేక్షించనున్నారు. అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పథకాలపై సభలు విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయాధికారి పద్మ, సిడిపిఒ స్వరూప, ఎంఇఒ సునీతారాణి, పంచాయితీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తారణాధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఐనవోలు :** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పెళ్లి రోజు సందర్భంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఈవో ఎమ్మెల్యే దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వినయ రాణి దంపతులకు స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం ఆలయ ఈవో శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్



**ప్రజాపక్షం/వాజేడు:** ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. సోమవారం వాజేడు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని కొంతమంది పేదల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకండి అన్నారు. గుడ్డిగా నమ్మి డబ్బులు ఎవరికి ఇవ్వొద్దని అర్హులైన ప్రతి పేదవారిని అధికారులే గుర్తించి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద రాజు, ఎస్కే కాజావలి, మల్లెల దుర్గారావు, చెన్నం ఎల్లయ్య, కాకర్లపూడి కళ్యాణ్, చిక్కుడి వెంకటేశ్వర్లు, సుధీర్, భీమయ్య ఉన్నారు.

## బికెఎంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం /హనుమకొండ:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలకు పెరిగిన ద్రవయోల్బణాన్ని దృష్టిలో పెట్టుకొని దినసరి వేతనాన్ని పెంచాలని, పార్లమెంటు స్థాయి సంఘం 2024 డిసెంబర్ లో కేంద్ర ప్రభుత్వానికి చేసిన సూచనలను అమలు జరపాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రమేష్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మోతె లింగారెడ్డి మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా గ్రామీణ పేదలు చేసిన పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం 2005వ సంవత్సరంలో తీసుకొచ్చిన చారిత్రకాత్మక చట్టం ఫలితంగా గ్రామీణ పేదల జీవితాల్లో చెప్పుకోదగిన మార్పులు వచ్చాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తున్నదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. దిన కూలి రూ. 600కు తగ్గకుండా ఇవ్వాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని, పని చేసేందుకు పనిముట్లు ఇవ్వాలని, కొలతలతో నిమిత్తం లేకుండా దిన కూలి ఇవ్వాలని, వారం రోజుల కొకసారి వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లాలో ఉన్న ఉపాధి హామీ పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మునిగాల బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరు వెంకటరాజం, ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మ ణ్, నాయకులు గొల్ల మహేందర్, మునిగాల స్వామి, బొట్ల బిక్షపతి, గోకల రాజయ్య, మునిగాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న హిమ తేజ నృత్య ప్రదర్శన



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మీరా సంగీత మండలి ఆధ్వర్యంలో సామ జగన్మోహన్ రెడ్డి భవనంలో స్థానిక, స్థానికేతర కళాకారులచే గాత్ర కచేరీలు తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ ఈ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు వివిధ రకాలైన సాంస్కృత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాకారుని హిమ తేజ చేసిన నృత్యం సందర్శకులను ఆకర్షించే విధంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కూనూరు శ్రీనివాస్ పలువురు కళాకారులను సన్మానించి బహుమతిగా పదివేల రూపాయలు అందజేశారు. వీరితోపాటు పోతన చారి తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటా:ఎమ్మెల్యే యశస్విని



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని ఏకె తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ హమ్యా అమ్మి ల చిన్న కుమార్ యువ రైతు ధరావత్ గోపి ఆదివారం కరెంట్ షాక్ తో మృతి చెందగా విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సోమవారం సంఘటన స్థలానికి చేరుకుని గోపి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు . మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాన ని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధణపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రేడ్డి, మందాటి శుదర్శన్ రెడ్డి, కూల్లూరి దామెందర్ రెడ్డి, మండల నాయకుడు చెరుకూరి నాగేశ్వర్ రావు, గ్రామ పార్టీ నాయకుడు బధ్రు నాయక్, మాజీ సర్పంచ్ సోము నాయక్ పాల్గొన్నారు.

## మతపరమైన అంశాలతో ఉపాధ్యాయులపై దాడులు



**ప్రజాపక్షం/కమలాపూర్:** సంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ ప్రధానోపాధ్యాలు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23వ తేదిన జరిగిన మూక దాడికి కారుకులైన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని కోరుతూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో కమలాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లోకి కుల, మత పరమైన అంశాలను తీసుకువచ్చి ఉపాధ్యాయుల పై అకారణంగా దాడులు చేయడం ఎక్కువైందని, వీటికి కారకులైన వారిని ప్రభుత్వం గుర్తించి వెంటనే శిక్షించాలని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని టిపిటిఎఫ్ కమలాపూర్ మండల అధ్యక్షులు ఉజ్జెతుల రాజు, ఉపాధ్యాయులు డిమాండ్ చేయడం జరిగింది. జిల్లా, మండల యుటిఎఫ్, టిపిటిఎఫ్, డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హెచ్ఎం రాములుపై దాడిచేసిన దుండగులను శిక్షించాలి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబలి రాములుపై మతోన్మాదంతో దాడి చేసిన దుండగులను శిక్షించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు డిమాండ్ చేసారు. సోమవారం భీమదేవరపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో టీచర్లు నల్లబ్యాడ్జీలతో విధులకు హజరైయ్యారు. మండలంలోని గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 21న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారని అన్నారు. దాడి జరిగి నెల రోజులు గడుస్తున్న దుండగులను అరెస్టు చేయలేదని, ఇప్పటికైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టి, పాఠశాలలను కుల, మత, వర్గ రహిత కేంద్రాలుగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.భాగ్యలక్ష్మి , ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి, కె. శ్రీనివాస్, బి.అశోక్ కుమార్, ఎ.స్రవంతి, ఎండి షహాన, బి.రమ, ఎం.నవీన్ కుమార్, విజయలక్ష్మి , లలిత, జి.రూప, అనిత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## కుంభాభిషేకానికి శృంగేరి పీఠాధిపతులకు ప్రత్యేక ఆహ్వానం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానంలో ఫిబ్రవరి 7నుండి9 వరకు జరిగే మహా కుంభాభిషేకం, మే15 నుండి 26 వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ ఆదేశాల మేరకు రీజినల్ జాయింట్ కమిషనర్ ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు సోమవారం బళ్ళారిలోని శృంగేరీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామిని కలిసి పీఠాధిపతి ఆధ్వర్యంలో న కుంభాభిషేకం నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఆహ్వానించారు. రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, కాళేశ్వరం ఆలయ కార్యనిర్వాహణ అధికారి మారుతి, ఆలయ పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ, వేద పారాయణ పండితులు పరిమి హరి, సుబ్రహ్మణ్య శర్మ పాల్గొన్నారు.

## గుట్కా విక్రయదారుల అరెస్టు

**ప్రజాపక్షం/ కమలాపూర్:** మండలంలోని అంబాల గ్రామానికి చెందిన పఠాన్ బడే సాబ్, దొడ్డిపాటి పోచయ్య అనే ఇద్దరు ప్రభుత్వ నిషేదిత గుట్కా, పాన్ మసలా ను వారి షాపుల నుంచి విక్రయాలు కొనసాగిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు కమలాపూర్ పోలీసులు తనిఖీలు చేయగా బడేసాబ్ వద్ద రూ. 4175. పోషాల్ వద్ద రూ. 4005 విలువ గల గుట్కా ప్యాకెట్ లభించడంతో ఇద్దరిపైకేసుచేసిఅరెస్టుచేసినట్లుకమలాపూర్ఇన్స్పెక్టర్హరికృష్ణతెలిపారు.